REGD. No HNL 18 ESTD. 1930 15-3-1991 శుక్రవారం రు. 1.50 పై

# జమీన్‌రైతు

సంపుటి: 63 సంచిక: 11 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్: 23649
ఉగాది శుభాకాంక్షలు

# రాజీవ్ రాకకు ముందే కాంగ్రెస్ జాబితా సిద్ధం?

(హైదరాబాదు వృత్తాంతం)

వచ్చే 'మే' నెలలో లోకసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 22వ తేదీన ఏ ఐ సి సి అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీతరఫున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించబోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి ఇటీవలి ఢిల్లీపర్యటనలో పనిలోపనిగా పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఇతర పార్టీ పెద్దలతో రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాన్ని చర్చించి వచ్చారు. ఈ నెల 25 వ తేదిలోగా పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థుల జాబితాను రూపొందించేందుకు వీలుగా 14 మంది సీనియర్ నాయకులతో పార్టీ ఎన్నికల కమిటీనికూడా ఏర్పాటు చేశారు. రాజీవ్‌గాంధీ రాష్ట్ర పర్యటనకు ముందుగానే ఈ కమిటీ సమావేశమై పార్టీ అభ్యర్థులను ఎంపికచేసి అధిష్ఠానవర్గానికి సిఫార్సుచేస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ లోకసభ సభ్యుల్లో స్వల్పమార్పులు మినహా దాదాపు పాతవాళ్ళకే అవకాశాలున్నాయి.



మొదటి పెద్ద పరీక్ష
మధ్యంతర ఎన్నికలు!

కానీ పదిహేను నెల్లక్రితం సర్వస్వం ఒడ్డి నానాకంటాలుపడి గెల్చినవారి చాలామందికి యింతలోనే ఎన్నికలను ఎదుర్కోవాలంటే తైత్యం కాలుతు. లక్షలకొద్ది డబ్బుకావాలి! పనిచేసే మనుషులుకావాలి; రెండునెలల్లో నియోజకవర్గమంతా కలయ తిరిగి ప్రచారాన్ని పూర్తిచేసుకోవాలి; పోలింగ్ ఏర్పాట్లు గావించుకోవాలి. శాసనసభ ఎన్నికలతోటి పార్లమెంటు ఎన్నికలు కూడా జరిగితే ముప్పాతిక భారాన్ని శాసనసభ అభ్యర్థులు మోస్తారు. పార్లమెంటు ఒక్కదానికే ఎన్నికలు జరగడం వల్ల ఖర్చంతా నిర్ణయించబడిన అభ్యర్థి భుజస్కంధాలమీద పడుతుంది. అందుకు మందికలిసి పంచుకోవలసిన బాధ్యతను ఒక్కడే నిర్వర్తించవలసి రావడమనేది కష్టసాధ్యమైన విషయం. కాబట్టే కాంగ్రెస్ పార్టీగాని, మరేపార్టీ అయినాగాని పార్లమెంటుకు నిలబడమంటే సహజంగానే విస్తృత ఉత్సాహాన్ని చూపించడంలేదు. పోటీచేయాలనేమాట అనుకుంటేనే వారి గుండెల్లో రైళ్ళుపరుగెడుతున్నాయి. పార్టీ సహాయపడవచ్చు. ఇతర విరాళాలు రావచ్చు. పార్టీనాయకులు ముఖ్యులు తిరగవచ్చు కాని ప్రచారం మొదలు పోలింగువరకూ శ్రద్ధాసక్తులతో, పట్టుదలతో పనిచేసే కార్యకర్తలను ఎక్కడి నుండి తెస్తారు? పోటీచేయాలనే అభ్యర్థులను ఎదుర్కొంటున్న పెద్దసమస్య ఇది.



అపోహలు, అపవాదులు, అనుమానాలు, వూహాగానాలతో తల దిమ్మెక్కే ప్రశాంతంగా ఆలోచించి ప్రశంసనీయమైన నిర్ణయం తీసుకొని పదవి హుందాతనాన్ని కాపాడిన

## రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్

ఇరువురు అభ్యర్థుల విషయమే తీసుకుంటే వారికి శాసనసభ అభ్యర్థులంటున్న

—కొరవ 7 వ పేజీలో

త్వరలో శుభారంభం
శ్రీదేవి రైస్‌మిల్
రా & బాయిల్డ్
పొట్టేపాళెం - నెల్లూరు 524 004



'కర్తవ్యం'లో రాధ

# ఒకేరోజు 8 హిందీ పాటలు- బొంబాయిలో బాలు రికార్డు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఇటీవల బొంబాయిలో ఆనంద్-మిలింద్ సంగీత దర్శకత్వంలో ఒకేరోజు ఎనిమిది హిందీ పాటలు పాడి, బొంబాయిలోని చిత్ర ప్రముఖుల దృష్టిని ఆకర్షించారు. ఇది బాలు నెలకొల్పిన సరికొత్త రికార్డు. త్వరలోనే ఈ రికార్డును కూడా అధిగమిస్తారేమో.

## 'కళాసాగర్' 17 వ క్రిటిక్ అవార్డులు (1990)

ఉత్తమ చిత్రం: సీతారామయ్యగారి మనుమరాలు, నిర్మాత: తెనుగుంట కామేశ్వరరావు (అక్షిమెంట్, మనసుమనుమ). దర్శకుడు: క్రాంతికుమార్ (సీతారామయ్యగారి మనుమరాలు). ప్రత్యేక ప్రశంస: మోహనగాంధీ (కర్తవ్యం). నటుడు: ఎ. నాగేశ్వరరావు (సీతారామయ్యగారి మనుమరాలు). నటి: విజయశాంతి (కర్తవ్యం). ప్రత్యేక ప్రశంస: మీనా (సీతారామయ్యగారి మనుమరాలు) కేరెక్టర్ ఆర్టిస్ట్: ఎ. పుండరీకాక్షయ్య (కర్తవ్యం) కేరెక్టర్ ఆర్టిస్టు: వాణిశ్రీ (బొబ్బిలిరాజా) హాస్యనటుడు: బాబు (ముద్దులమేనల్లుడు). హాస్యనటి: శ్రీలక్ష్మి (చెవిలోపువ్వు). కథ, కర్తవ్యం. సంభాషణలు: పరుచూరి సోదరులు (కర్తవ్యం). ప్రత్యేక ప్రశంస: గణేష్‌పాత్రో. (సీతారామయ్యగారి మనుమరాలు). గీతం: సీతారామశాస్త్రి. ('ఇల్లాలు' మొద్దబ్బాయి సువ్వులో') గాయకుడు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం (జగదేకవీరుడు - అతిలోకసుందరి). గాయని: చిత్ర (జగదేకవీరుడు-అతిలోకసుందరి), సంగీత దర్శకుడు: ఇళయరాజా, ఛాయాగ్రాహకుడు: సరోజ్‌పాడి (కోకిల). సంకలనకర్త: గౌతంరాజు (కర్తవ్యం). జ్యూరీ అవార్డు: విద్యాసాగర్ (ఉదయం).

న్యాయనిర్ణేతలుగా ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెమాల సుందరరామిరెడ్డి, సవేరా హోటల్ మేనేజింగ్ డైరెక్టర్- చిత్రనిర్మాత ఎ.వి.కె. రెడ్డి చిత్రనిర్మాత నవతా కృష్ణంరాజు వ్యవహరించారు.

### మలయాళీ దర్శకులపై మోజు

మలయాళ చిత్రాలు అనువాదాలుగా బాగా ఆడాయి. వాటితో కొన్ని డి తెలుగు రూపాంతరాలు కూడా బాగా డబ్బు చేసుకున్నాయి. దాంతో మలయాళీ దర్శకులలో ఏదో విశిష్టత ఉందని కొందరు తెలుగు నిర్మాతలు ప్రియదర్శన్, ఫాజిల్ లాంటి డైరెక్టర్లను ఎక్కువ మొత్తమిచ్చి బుక్ చేశారు. ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన 'నిర్ణయం' టుప్‌మని ఎగిరిపోవ

తంతో నిర్మాతలు కనుగుడ్లు తేలేశాడ. అసలీ దర్శకులను పెట్టుకోవడ మెందుకని సూటి...

—కొరవ 11 పేజీలో

## ఎస్. గోపాలరెడ్డి తొలి నవ్వుల చిత్రం రెడీ!

"మా భార్గవ్ ఆర్ట్స్‌లో ఇది తొలి సంపూర్ణ వినోదాత్మక చిత్రం. విశాఖపట్నంలో కేవలం 24 రోజుల్లో షూటింగ్ ముగించాం. ఏప్రెల్ మొదటి వారంలో ఫస్ట్‌కాపీ వస్తుంది. నాయకులుగా నటించిన నలుగురు యువకులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది. నాయిక నిరోషా ఎంతగానో సహకరించింది. విశాఖవాసి ఆర్. వి. ప్రసాద్ విలన్‌గా రాణించగలడు," అన్నారు ఎస్. గోపాలరెడ్డి. చక్కని కథనాన్ని ఎన్నుకుని, ఫ్లాష్‌గా చిత్రనిర్మాణాన్ని కొనసాగిస్తారు గనుకనే ఎస్. గోపాలరెడ్డి చిత్రాలపట్ల అందరూ ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ఈయన కోడి రామకృష్ణ దర్శకత్వంలో నిర్మించిన "మధురా నగరి"లో నిరోషా, శ్రీకాంత్, రవికుమార్, రియాజ్, ఆర్. వి. ప్రసాద్, వై. విజయ, శుభ, సుధారాణి, అనిత, బాబూమోహన్ నటించారు. మాటలు: గణేష్ పాత్రో. పాటలు: వెన్నెలకంటి సంగీతం: బాలకృష్ణ. ఛాయ: రమణరాజు ★

# ఆదర్శచిత్రం నిర్మించినందుకు అప్పులతో నిర్మాత ఆత్మాహుతి!

గురజాడ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను, ఆదర్శాలను 'గురజాడ' పేరుతో తెరకెక్కించిన కామిరెడ్డి భుజంగరావు ఎందరో ముఖ్యుల ప్రశంసలందుకొని, రాష్ట్రప్రభుత్వ 'నంది అవార్డు'ను కూడా పుచ్చుకున్నారు. ఐతే ఏం - ఆ డాక్యుమెంటరీని రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిసంస్థగాని, మరెవరుగాని కొనుగోలు చేయలేదు. దాంతో ఉన్నదానిపై రాన్ని కోల్పోయి, అప్పులపాలైన భుజంగరావు పెక్కు ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారు. అవమానాన్ని భరించలేక ఆయన భార్య నిరదు డిసెంబర్ 14న శరీరంపై కిరోసిన్ పోసుకొని ఆత్మాహుతి చేసుకుంది. ఆమెను రక్షించబోయిన భుజంగరావు కూడా అగ్నికి బలియై, గుంటూరు సెయింట్ జోసఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 8న కనుమూశారు. 'స్వంతలాభం కొంత మానుకో' అని ప్రబోధించిన గురజాడ చిత్రాన్ని రూపొందించిన ఆదర్శ నిర్మాత ఈ విధంగా ఆహుతి కావడం శోచనీయం.

### నరసరాజు చిత్రానికి సత్యారెడ్డి దర్శకత్వం

ప్రముఖ రచయిత డి. వి. నరసరాజు ఆయనకుమార్తె కవితకోసం ఒకచిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో సుమన్ హీరో. నెల్లూరీయుడు సత్యారెడ్డి దర్శకుడు.

## మద్రాసు సినిమావార్తలు

### వినోదపుపన్నుల తికమకలు

తెలుగు సినిమారంగంలోనివారి కోర్కెలపై ముఖ్యమంత్రులు వరాలజల్లు కురిపించడం సహజం. స్వరాష్ట్రంలో తయారయ్యే చిత్రానికి ఒకపన్ను. వీటిలో భారీచిత్రాలకు 18 శాతం, 24 ప్రింట్ల చిన్నచిత్రాలకు 9 శాతం. ఐదు సంవత్సరాల పైబడిన చిత్రాలకు 80 శాతం. పది సంవత్సరాల పైబడినచిత్రాలకు 60శాతం చొప్పున వినోదపుపన్నులో మినహాయింపు ఇవ్వడం జరిగింది. అంగ్లచిత్రాలకు షోటాప్పు! వీటిని థియేటర్లవారు ఎంత వరకు నిర్దుష్టంగా ఆచరణలో పెడుతున్నారు? ఒక ఎగ్జిబిటర్‌ను ఈ విషయం గురించి అడిగితే, "నిజమే. ఈ లెక్కలతో కసరత్తు పట్టేవారెవరు? టాక్స్ ఆఫీసర్లకు కూడా ఈ కలాపూర్వాన్న తలనొప్పే. ఏదో ఒక విధంగా సర్దుకుపోయి ఎంతో కొంత టాక్స్ చెల్లించడమేగాని పన్నుల విధానాన్ని తుచ తప్పకుండా అమలుచేయడం కష్టసాధ్యమే," అన్నారు; ఆ మాటల్లో అసహజమేమీలేదు. పన్నుల విధానాలను ఎప్పటికప్పుడు విడుదలయ్యే చిత్రాలను బట్టి అనుగుణంగా జరిగేలా చూడడం ప్రభుత్వాధికారులకు కూడా సాధ్యంకాదు. లోటుపాట్లు ఏరంగంలోనైనా వుండనేవుంటాయి.

### సినిమా పేరుమీద తర్జనభర్జనలు

మార్చి చివరివారంలో విడుదలయ్యే మోహన్‌బాబు సొంత చిత్రం "అసెంబ్లీ

—కొరవ 11 పేజీలో

**BEST WISHES TO THE EMINENT SEXOLOGIST**

We are extremely happy to learn that Dr. E RAJAGOPALA REDDY who achieved NATION-WIDE recognition as an eminent sexologist, has started COACHING IN SEXOLOGY FOR DOCTORS.

Because sexology Is not yet incorporated in the Medical Curriculum in India, doctors who are interested to learn and practise sexol gy have now an opportunity to utilize his EXPERTISE, ACKNOWLEDGED BY MANY EMINENT PROFESSORS OF VARIOUS MEDICAL INSTITUTIONS

We wish him all success.

Dr. R. OBUL REDDY
Anaesthesiologist

Dr. V. DASARADHARAMA REDDY
Cardiologist

CALIFORNIA
U. S. A.

## ● అశ్రుతర్పణం ●



జననం : 11-9-1966 మరణం : 28-2-88

చిన్నవాడైనా అందరిచేత మంచి అనిపించుకొని,
అకాలంగా మృత్యువాతబడి మాకు దూరమైన
మా చిన్ని

### పెనుబల్లి గిరిధర్

స్వర్గస్తుడై 28-2-91 తేదికి మూడు సంవత్సరాలు నిండుతాయి
అతని పవిత్రాత్మకు దైవసన్నిధిలో చిరశాంతి కలగాలని
ప్రార్థిస్తూ, అశ్రుతర్పణం సమర్పిస్తున్నాము.
నిన్ను మరువలేని

పెనుబల్లి శ్రీనివాసులు (M.R.O. కేపల్లె, వసుంధర
తల్లిదండ్రులు

జితేంద్ర, చక్రధర్-అన్నలు సునీత-సూర్యకార్తీక-అక్క- బావ

# పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

[illegible]

జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 75-00 |
| ఆరు నెలలకు | రూ. 40-00 |
| విడి ప్రతి | రూ. 1-50 |

# ప్రార్థన



1933 - 1991

నా తండ్రిగారు

## డా. నేదురుమల్లి వీరరాఘవరెడ్డి

అడిషనల్ డైరెక్టర్ అనిమల్ హస్బెండ్రీ

23-2-91 న పరమపదించినారు.

వారి పవిత్రాత్మకు పరలోకంలోనైనా

ప్రశాంతిని కల్గించాలని పరమాత్మను ప్రార్థిస్తూ...

నేదురుమల్లి సురేంద్రనాథ్ రెడ్డి-కుమారుడు

సౌభాగ్యలక్ష్మి (భార్య) సుమలత (కోడలు)

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore